లక్ష్మీనృసింహస్వామికి నిత్యారాధనలు

అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 2: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి నిత్యారాధనలు శుక్రవారం శాస్త్రోక్తంగా సాగాయి. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం చేశారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. సాయంత్రం స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ వైభవంగా చేపట్టారు. అమ్మవారికి ఊంజల్‌సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. అనుబంధ పర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం చండీహోమం జరిగింది. మాస శివరాత్రి సందర్భంగా 108 దక్షిణావ్రత శంఖాలతో స్ఫటికలింగేశ్వర స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 6 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖాజానకు రూ. 10,24,087 ఆదాయం సమకూరిందని అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

హోలియ దాసర్లను ఎస్సీ 'ఏ'లో చేర్చాలి

- రాష్ట్ర హోలియా దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహంగీర్

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సంఘం అధ్యక్షుడు జహంగీర్

బీబీనగర్, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణలో భాగంగా హోలియ దాసరులను ఎస్సీ ఏలో చేర్చాలని రాష్ట్ర హోలియ దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు టంటం జహంగీర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా శుక్రవారం బీబీనగర్ మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ రాష్ట్రం లో 59 ఎస్సీ ఉపకులాలు ఉన్నాయన్నారు. గతంలో హోలియ దాసరి కులస్తులు వీధి భాగోతాలు ఆడుతూ జీవనం సాగించే వారని, కానీ నేడు సినిమాల ప్రభావంతో భాగోతాలు బంద్ అయ్యాయన్నారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి రెండ్ల శంకర్, కార్యవర్గ సభ్యులు రఘు, సాంబమూర్తి, బొల్లు శ్రీనివాస్, ఉమ్మనమైన శ్రీనివాస్, పెద్ద వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షించాలి

- మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు

మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు

భువనగిరి అర్బన్, ఆగస్టు 2: ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో, ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ పి.వెంకటేశ్వర్లు సూచించారు. పట్టణంలోని 7వ వార్డులో శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవంలో ఆయన పాల్గొని కాలనీ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం వార్డులో మురుగు నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారు. వార్డులలో ఏవైనా సమస్య లుంటే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, కౌన్సిలర్లు దిడ్డికాడి భగత్, బొర్ర రాకేశ్, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకుడు నల్ల చంద్రస్వామి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీవర్గీకరణ కోసం 30 ఏండ్లుగా చేపట్టిన పోరాటం ఫలించిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ప్రధానకార్యదర్శి బాలురాజ్, బలహీనవర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, మల్లయ్య, లింగస్వామి, సత్యనారాయణ, మధుసూదన్, రాములు, శేఖర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి నల్ల స్వామి, నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, పల్లపు దుర్గయ్య, కాటేపల్లి యాదయ్య, శివగళ్ల ముత్యాలు, గర్దాసు రవీందర్ పాల్గొన్నారు.

కృష్ణాజలాల పైప్‌లైన్‌కు మరమ్మతులు

పైప్‌లైన్‌కు మరమ్మతు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

భువనగిరి అర్బన్, ఆగస్టు 2: భువనగిరి మండలం అనంతారం బస్టాండ్ సమీపంలో కృష్ణాజలాల పైప్‌లైన్‌కు ఉన్న లీకేజీ మరమ్మతు పనులను మున్సిపల్ సిబ్బంది శుక్రవారం చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు పనులను పరిశీలించి సిబ్బందికి సలహాలిచ్చారు. పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతు పనులు చేపడుతున్నామని, దాంతో శనివారం కూడా పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. ఆయన వెంట కమిషనర్ పి.రామానుజులరెడ్డి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా


మున్సిపాలిటీ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్, ఆగస్టు 2 : చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీయం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం పోరుబాటలో భాగంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నర్సింహ, ఎండీ పాషా, గోపగోని లక్ష్మణ్, ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల శ్రీనివాస్, బత్తుల దాసు, గోశిక కరుణాకర్ పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడి మృతికి పలువురి సంతాపం

రామన్నపేట, ఆగస్ట్ 2: పట్టణ కేంద్రానికి చెందిన సీపీఎం మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ శుక్రవారం మృతి చెందాడు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, నాయకులు శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ప్రజల సౌకర్యార్థం ప్రజాపాలన సేవా కేంద్రం

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 2 : ప్రజల సౌకర్యార్థం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపాలిటీలతోపాటు అన్ని మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అను నిత్యం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికీ అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యామ్‌సుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడేలా కార్యాచరణ

అధికారులు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన విషయాలను ప్రజలకు ఉపయోగపడేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే ఆదేశించారు. సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్‌కు సంబంధించి 24 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 29 నుంచి ఈ నెల 2 వరకు ఐదు రోజుల పాటు జిల్లాలోని తుర్కపల్లి మండలం ధర్మారం, రాజపేట మండలం దూది వెంకటాపురం, యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్, మోటకొండూరు మండలం వర్టూరు, రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామాల్లో గ్రామానికి ఐదుగురు సభ్యులు చొప్పున ఐదు రోజులపాటు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఏ. కృష్ణన్, జడ్పీ సీఈఓ శోభారాణి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధి పి.వెంకటేశ్వర్లు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డీఆర్‌డీఓ సురేశ్ పాల్గొన్నారు.

సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన బొమ్మలరామారం మండల సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

గృహ నిర్బంధంలో ఉన్న రహీంఖాన్‌గూడెం మాజీ సర్పంచ్

ఎక్కడికక్కడ మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

బీబీనగర్, ఆగస్టు 2 : మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పాల్గొనకుండా పోలీసులు అడ్డుకున్నారు. మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామ సర్పంచ్ మంచాల రవికుమార్‌ను పోలీసులు గృహ నిర్బంధం చేసారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు తాము గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తాము అప్పులు తెచ్చి పనులు చేశామని, ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు గడుస్తున్నా తమ సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

బొమ్మలరామారం : గ్రామాల్లో తాము చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మేడబోయిన గణేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు తరలివెళ్లారు. అనంతరం హైదరాబాద్ పోలీసులు సర్పంచులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపడానికి వెళ్తున్న సర్పంచులను పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. కార్యక్రమలో మాజీ సర్పంచులు భట్కిర్ బీరప్ప, రాంరెడ్డి, గోవింద్, శ్రీనివాస్, సరియా, నవీన్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాంపాక నాగయ్యతో పాటు పలువురు సర్పంచులు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లగా పోలీసులు వారిని అరెస్టు చేసి తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- తాసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థుల ఆందోళన

తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆలేరురూరల్, ఆగస్టు 2 : పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపకార వేతనాలను పెంచాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, శిథిలావస్థలో ఉన్న ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త భవనం నిర్మించాలని కోరుతూ తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శ్రావణ్‌కుమార్, శివప్రసాద్, మహేశ్, సునీల్, బాబు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ హమీద్‌పాషా


సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు

వలిగొండ, ఆగస్టు2: సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ ఎస్‌కే.హమీద్‌పాషా అన్నారు. మండల కేంద్రంలోని వెంకటేశ్వర ప్రభు త్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. అనంతరం సీపీఆర్ చేసే పద్ధతిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ హేమంత్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్, మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

వలిగొండ, ఆగస్టు 2: కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నర్సయ్యగూడెం గ్రామ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వల్లపు నర్సింహ(60) వ్యక్తిగత పనిమీద టీవీఎస్ ఎక్సెల్‌పై వలిగొండకు వచ్చాడు. పని పూర్తి చేసుకొని మధ్యాహ్నం 3 గంటల సమయంలో గ్రామానికి తిరిగి వెళ్తుండగా నర్సయ్యగూడెం గ్రామ సమీపంలోని మొద్దుల కుంట వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దాంతో నర్సింహకు తీవ్ర గాయాలై అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

ఆత్మకూరు(ఎం) ఎంపీడీఓగా రాములునాయక్

రాములునాయక్

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 2 : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రాములునాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఎంపీడీఓ వలిగొండ మండలానికి బదిలీ కాగా గద్వాల్ ఎంపీడీఓగా పని చేస్తున్న రాములునాయక్ ఆత్మకూరు(ఎం)కు బదిలీ అయ్యారు.

సీపీఐ మండల కార్యదర్శిగా వెంకటేశ్

వెంకటేశ్

సీపీఐ ఆత్మకూరు(ఎం)మండల కార్యదర్శిగా మారుపాక వెంకటేశ్ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ సహాయ కార్యదర్శిగా బత్తిని నరేశ్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో పార్టీ నాయకులు జల్లి రాములు, ముత్యాలు, లాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వెంకటేశ్వర్లు


వెంకటేశ్వర్లు

ఆలేరురూరల్, ఆగస్టు 2 : ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పూజారి వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జనగామ జిల్లా నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బదిలీపై ఆయన ఆలేరుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాపించాలి

- డీడబ్ల్యూఓ కృష్ణవేణి


తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్న డీడబ్ల్యూఓ

భువనగిరి అర్బన్, ఆగస్టు 2: చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లిపాలనే పట్టించాలని డీడబ్ల్యూఓ కృష్ణవేణి సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళా శిశు సంక్షేమశాఖ, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే తల్లిపాలు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి ఆర్ఎంఓ విజయకుమారి, సీడీపీఓ శైలజ, పోషణ అభియాన్ సిబ్బంది రజాక్, రమేశ్, సూపర్‌వైజర్లు నర్మద, నాగమణి, పద్మ, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-5 ఆధ్వర్యంలో శుక్రవారం తల్లి పాల ప్రాధాన్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోద ధనమ్మ మాట్లాడుతూ తల్లి పాలు తాగితే బిడ్డ రోగ నిరోధ శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.సోమేశ్వరి, బి.వసంత పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని బండసోమారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం తల్లులు, బాలింతలు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్ కాటిక అనుజారాణి ఏఎన్ఎం శోభ, ఆశావర్కర్ విజయ పాల్గొన్నారు.

బండసోమారంలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

బీఆర్ఎస్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

రామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అడ్డగూడూరు, ఆగస్టు 2: మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తోట సోమనారాయణ తండ్రి రామయ్య, పార్టీ గ్రామశాఖ మాజీ ఉపాధ్యక్షుడు మందుల యాదగిరి కుమారుడు వంశీ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం గ్రామానికి వెళ్లి బీఆర్ఎస్ నాయకులను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, నాయకులు కూకునూరి వెంకట్‌రెడ్డి, చిత్తలూరి నరేశ్, వడ్డె యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అయిలయ్య నిజాయితీని నిరూపించుకోవాలి

- బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ నరహరి

సమావేశంలో మాట్లాడుతున్న నరహరి

యాదగిరిగుట్ట, ఆగస్టు 2: కొండపైన దుకాణాల అనుమతి, దేవస్థాన ఉద్యోగుల బదిలీ నిలిపివేసేందుకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య డబ్బులు వసూళ్లకు పాల్పడిన్నట్లు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారని, అతడిపై వచ్చిన ఆరోపణలు నిజం కాదని చెప్పగానే సరిపోదని, ఆయన స్వామివారి పాదాల వద్దకు వచ్చి ప్రమాణం చేసి తన నిజాయితీ నిరూపించుకోవాలని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేపై ఆరోపనలు చేస్తే కాంగ్రెస్ పట్టణ నాయకులు ఎందుకు ఉలికి పడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. గతంలో 50 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కనాడూ గుట్ట అభివృద్ధిపై ఆలోచించలేదన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాగానే రూ. 1200 కోట్లతో ఆలయాన్ని మహాద్భుతంగా పునర్నిర్మించారని అన్నారు. దేవాలయంలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించవన్నారు. యాదగిరిగుట్ట ఆలయం ఉన్నంత కాలం కేసీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. యాదగిరి కొండపైన ఇంకా మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దానిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. పట్టణంలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని భయపడి కాంగ్రెస్ నాయకులు ప్రమాణాలను తెరతీశారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమైన్నట్లు తెలిపారు. ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాబా, వార్డు అధ్యక్షుడు గడ్డం చంద్రం, మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షుడు షేక్ దావూద్, నాయకులు గడ్డమీది రాజాలు, దండెబోయిన వీరేశం, గ్యాదపాక క్రాంతి, ఎండీ. యాకూబ్, భక్త కన్నప్ప, తోటకూరి మల్లేశ్, చిరంజీవి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపీడీఓ శ్రీనివాసరావు

మొక్కలను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 2 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగరహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు సూచించారు. డ్రై డేను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అనంతారం, తాజ్‌పూర్ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. మన ఇంట్లో, పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ దినకర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

డ్రైడేను పాటించాలి : ఎంపీడీఓ

ఆత్మకూరు(ఎం) : ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని మండల వైద్యాధికారి వంశీకృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో పర్యటించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములునాయక్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ అజీజ్, ఏఎన్ఎం కృష్ణవేణి పాల్గొన్నారు.

దివీస్ సహకారంతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న దివీస్ అధికారి

వలిగొండ, ఆగస్టు 2: మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో దివీస్ లేబొరేటరీస్ చౌటుప్పల్ వారు రూ.5.36 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ఫిల్టర్‌ను శుక్రవారం కంపెనీ అధికారి ఎస్.సాయికృష్ణ ప్రారంభించారు. వాటర్ ఫిల్టర్‌ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, జహంగీర్, శంకరయ్య, నర్సింహ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని

కస్తూర్బా విద్యాలయంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని

గుండాల, ఆగస్టు 2: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలుగుతారని డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని అన్నారు. గుండాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్ సందర్భంగా 7 సూత్రాలను పాటించాలని, చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరి చేరవని చెప్పారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట వైద్యాధికారి డా.హైమావతి, ఎస్ఓ విజయలక్ష్మి, సీహెచ్ఓలు శ్రీనివాస్, వెంకటేశ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆలేరులో విద్యుత్ వినియోగదారుల సమావేశం

ఆలేరురూరల్,ఆగస్టు 2 : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెరుగైన విద్యుత్ సరఫరా కోసం తీసుకోవాల్సిన చర్యలపై వినియోగదారుల సూచనలతో పాటు విద్యుత్ సమస్యలపై వినియోగదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఆటంకం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏడీఈ సూర్యనాయక్, ఏఈ మిట్ట వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 2 : పట్టణ పరిధిలోని సీతవానిగూడేనికి చెందిన తంతరపల్లి బాలరాజు కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు (1992-93 ఎస్ఎస్‌సీ బ్యాచ్ టెన్త్ విద్యార్థులు) శుక్రవారం అతడిని పరామర్శించారు. రూ.17,800 ఆర్థికసాయం అందించారు. పూర్వ విద్యార్థులు శెట్టి శ్రీనివాస్, దోర్నాల గణేశ్, యాదగిరి, ఏలె శ్రీనివాస్, కటకం వెంకటేశం పాల్గొన్నారు.